
తొర్రూరు : మంత్రికి వినతిపత్రాన్ని అందిస్తున్న గౌడ సంఘం నాయకులు


పెద్దవంగర : కొరిపెల్లిలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి దయాకర్‌రావు

# గీత కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

- వారి అభివృద్ధికి రూ.100 కోట్ల కేటాయింపు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, అక్టోబర్1: సీఎం కేసీఆర్ గీత కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు గౌడ సంఘ నాయకులు మంత్రి దయాకర్‌రావును హనుమకొండలోని అతిథి గృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొర్రూరులో గౌడ సామాజిక వర్గానికి ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని, దానికి స్థలం కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గౌడ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రూ.100 కోట్లతో ప్రత్యేక పథకం ఏర్పాటుకు నిధుల కేటాయించడం హర్షనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈత చెట్ల పెంపకం, లైసెన్స్ రెన్యువల్ గడువు పెంపు, లైసెన్స్ మంజూరు సులభతరం చేయడంతో గౌడన్నలు సంతోషంగా ఉన్నారన్నారు. వారి సంక్షేమానికి మరిన్ని వసతులు కల్పించనున్నారని తెలిపారు. రూ.8 కోట్లు వెచ్చించి హైదరాబాద్‌లో నీరా కేఫ్ ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలో గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చెట్ల రకం పన్నును శాశ్వతంగా రద్దు చేశారన్నారు. అంతేకాకుండా గత బకాయి రూ. 8 కోట్లను మాఫీ చేసిన విషయం గుర్తు చేశారు. ఎక్స్‌గ్రేషియాను రూ. 2లక్షల నుంచి 5 లక్షలకు పెంచమన్నారు. శాశ్వతంగా అంగవైకల్యం చెందిన గీత కార్మికులకు గతంలో ఆపద్బంధు పథకం ద్వారా రూ.50 వేలను మాత్రమే ఇచ్చేవారు. స్వరాష్ట్రంలో రూ.5 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. గీత కార్మికులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేశ్ గౌడ్, మండల శాఖ అధ్యక్షుడు రాయిపల్లి యాకయ్య, జీఎస్ పీఎస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమారస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపురి అశోక్, సర్దార్ సర్వాయి పాపన్న అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి కుమార్, నాయకులు పెరుమాండ్ల రమేశ్, చిత్తలూరి సతీష్, అనపురం వెంకన్న, పరీదుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ దేవేందర్, ముత్తిలింగం, రాజకుమార్, నాగయ్య, నిమ్మల రవి, సోమయ్య, అశోక్, మదన్ ప్రసాద్, శోభన్ బాబు పాల్గొన్నారు.

### జమస్తాన్‌పురం సర్పంచ్ మృతి

**పాడె మోసిన మంత్రి ఎర్రబెల్లి**

తొర్రూరు : అనారోగ్యంతో మృతి చెందిన సర్పంచ్ అంత్యక్రియల్లో మంత్రి ఎర్రబెల్లి స్వయంగా పాడె మోసి నాయకుడిపై అభిమానం చాటుకున్నారు. పార్టీ నాయకులకు అండగా ఉంటామని మరోసారి మంత్రి నిరూపించారు. మండలంలోని జమస్తాన్‌పురం సర్పంచ్ జూరెడ్డి రవీందర్‌రెడ్డి (58) అనారోగ్య సమస్యలతో శనివారం అర్ధరాత్రి కన్నుమూశారు. రవీందర్‌రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని మంత్రి కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సర్పంచ్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలబడుతుందన్నారు. మంత్రి వెంట ఎంపీపీ చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కే హరిప్రసాద్, సోమారం సర్పంచ్ టీ సంపత్, ఎంపీటీసీ మునిగేటి శోభ, మండల కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, బీఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, బానోత్ చందులాల్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.


అంత్యక్రియల్లో పాడె మోస్తున్న మంత్రి ఎర్రబెల్లి

### భక్తిభావంతో మానసిక ప్రశాంతత

పెద్దవంగర : భక్తిభావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని కొరిపెల్లి గ్రామంలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రెడ్డి యూత్ సంఘ నాయకులు గ్రామాలో చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అలాగే మండల కోఆప్షన్ సభ్యుడు ముజీబుద్దీన్ సోదరుడు అజారుద్దీన్ వివాహానికి మంత్రి దయాకర్‌రావు, రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ ఎన్ సుధాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజుల శోభ, ఎంపీటీసీ సబితా వెంకన్న, ఉప సర్పంచ్ వీరారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, నవీన్, సోమిరెడ్డి, వెంకన్న, ప్రసాద్‌రావు, చిరంజీవి, రెడ్డి యూత్ వినాయ ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు మహేందర్‌రెడ్డి, అనిల్ రెడ్డి, దీల్‌చందర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, యాకన్నరెడ్డి, కమలాకర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

### పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మరిపెడ, అక్టోబర్ 1 : పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరవని మున్సిపల్ కమిషనర్ ఏ రాజు అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని 13వవార్డులో వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డితో కలిసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తడిపొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ టబ్బులు అందజేసిందన్నారు. వివిధ వార్డుల్లో వ్యర్థాల సేకరణకు ట్రాక్టర్, ఆటోలను ఏర్పాటు చేసిందన్నారు. వీధుల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.


శ్రమదానం చేస్తున్న కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి

# బీఆర్ఎస్ విజయానికి అహర్నిశలు కృషి చేయాలి

- ఈ నెల 9న మెగా జాబ్ మేళా
- యూత్, సోషల్ మీడియా ఎన్నికల మండల సమన్వయ కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి, అక్టోబర్ 1 : బీఆర్ఎస్ వరుసగా మూడోసారి గెలుపొందడానికి అహర్నిశలు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల యూత్ ఇన్‌చార్జి దార్ల భాస్కర్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో 12 గ్రామాల యూత్ నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి మాట్లాడారు. ఈ నెల9న మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్యచంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయాలని కోరారు. ఈ జాబ్ మేళాకు 70కి పైగా కంపెనీలు సుమారు 2,500 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం యూత్, సోషల్ మీడియా ఎన్నికల మండల సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా ఆది చందు, ఒడపెల్లి సందీప్, గుగులోత్ రవినాయక్, తమ్మడపల్లి పవన్, కట్ల అనిల్, పప్పుల శ్రీశైలం, సపావత్ నరేశ్, మామిడి కిరణ్, గడ్డం వెంకటేశ్, గుగులోత్ నరేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో మండల ఎన్నికల సమన్వయకర్తలు కూటికంటి మధు, వేముల శ్రీనివాస్, యూత్ నాయకులు బానోత్ రాజు, ముత్యాల యాకయ్య, బూర రజినీకాంత్, పెండ్లి మహేందర్, నాగెల్లి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

### ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 1 : జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వీ రాధాకృష్ణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8 వరకు అర్హత కలిగిన వారు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలన్నారు. ఈ నెల 9న అడ్మిషన్ల కోసం విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. 14 సంవత్సరాలు నిండి పదో తరగతి పాసైన వారు వెబ్‌సైట్ ద్వారా వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి దరఖాస్తు చేయాలని పేర్కొన్నారు. మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.


ర్యాలీ తీస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, సర్పంచ్, వైద్య సిబ్బంది

### నెల్లికుదురు పీహెచ్‌సీలో శ్రమదానం

నెల్లికుదురు, అక్టోబర్ 1 : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఎంపీడీవో శేషాద్రి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆదివారం కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సర్పంచ్, ఉప సర్పంచ్ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ఆవరణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే గ్రామాలు అద్దంలా మెరిసిపోతాయన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీ యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి, ఉప సర్పంచ్ యాకయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రహిమాన్, కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ తీస్తున్న జైన మతస్తులు

### ఘనంగా దశ లక్షన్ పర్వ్

డోర్నకల్, అక్టోబర్ 1 : డోర్నకల్‌లో జైన మతస్తులు దశ లక్షన్ పర్వ్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పది రోజుల ముగింపు సందర్భంగా మహవీర్ భగవాన్ విగ్రహం జైన మందిరం నుంచి వీధుల్లో జైనులు సంప్రదాయ దుస్తులు ధరించి, డీజేతో నృత్యం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైన మత పెద్దలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, అక్టోబర్ 1: మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు ఆదివారం మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించి, ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటానన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ ముర్రిగాడుదుల శ్రీనివాస్, ఆర్బీఎస్ గ్రామ కన్వీనర్ తంగెళ్లపల్లి మల్లికార్జునచారి, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉషయ్య, జనార్దన్, శ్రీను, గణేశ్, సోంబాబు, నవీన్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

### పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ..

దంతాలపల్లి : మండలంలోని దాట్ల గ్రామంలో బాధిత కుటుంబాన్ని పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము పరామర్శించారు. గ్రామానికి చెందిన ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అదివారం ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అయన వెంట మహేందర్, రమేశ్, సుధాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


పెద్దవంగర : మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సుధాకర్‌రావు